
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

నిర్మల్ జిల్లా వార్తలు

8

మంగళవారం 9 సెప్టెంబరు 2025



ఇబ్రహీం సాగర్ చెరువు ఆక్రమణపై ఆందోళన



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

నిర్మల్‌రూరల్,సెప్టెంబరు8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సిద్దాపూర్‌లో గల ఇబ్రహీం సాగర్ చెరువును కొంత మంది అక్రమార్కులు ఆక్రమించి పూడ్చి వేస్తున్నారని దీనిపై ప్రభుత్వం తక్షణమే చ ర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జి ల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ అన్నారు. సోమవారం చెరువు ఆక్రమణ గురించి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలి పారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్, వసంత్ రావు,అబ్దుల్‌సాదిక్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ చైర్మన్‌పై

మంత్రి వాకాటికి ఫిర్యాదు



మంత్రికి ఫిర్యాదు చేస్తున్న ముదిరాజ్‌లు

నిర్మల్,సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి):నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం పీచర గ్రామంలో హైకోర్టు ఆదేశాల ప్రకారంనూతన మత్స్యసొసైటీ ఏర్పా టుకు ఆదేశించినప్పటికీ రాష్ట్రఫిషరీస్ డెవలప్ మెంట్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ పీచర ముదిరాజ్ సంఘం ఆధ్వ ర్యం లో రాష్ట్ర పశుసంవర్థక మత్స్యశాఖ, యు వ జన క్రీడల శాఖమంత్రిశ్రీహరి ముది రాజ్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రి వాకాటి శ్రీహరిని కలిసి పీచరలో గంగపుత్రులతో పాటు మరికొంద రు వర్గాల వారు ముదిరాజ్‌లపై కక్షసాధింపు చర్య లకు పాల్పడుతూ హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్మల్ జిల్లామత్స్య శాఖఏడీని సైతం బెదిరి స్తూ సొసైటీని ఏర్పాటును అడ్డుకుంటున్నారని ఫి ర్యాదు చేశారు.గ్రామంలో రెండే రెండు గంగపుత్ర కుటుంబాలు ఉండగా సుమారు ఐదు చెరువులను తమ ఆధీనంలోకి తీసుకొని 100 కుటుంబాలు ఉన్న ముదిరాజ్‌లనుకాదని పెత్తనంచెలాయించడం పట్ల ముదిరాజ్‌మత్స్యకారులు అసహనంవ్యక్తం చేశారు. చట్టపరంగా తాము పోరాడి తెచ్చుకున్న ఆదేశాలను సైతం లెక్కచేయకపోవడంపై హైకోర్టు వెంటనే స్పందించి అందరిపై కోర్టు ధిక్కార కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించేలా రాష్ట్ర సీఎంకి నివేదించాలని మంత్రి వాకాటి శ్రీహరి ద్వారా కోరారు.ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్ మెట్టు సాయి కు మార్ తన ఉనికిని కాపా డుకోవడానికి పెద్ద ఎత్తు న అక్రమాలకు పాల్పడుతూ అధికారులను బెదిరి స్తూ ముదిరాజ్ మత్స్యకారుల సొసైటీలను అడ్డుకుంటున్నారని పీచర ముది రాజ్ మత్స్యకారుల సం ఘంతో పాటు మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్‌లు మంత్రిశ్రీహరికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీచర మత్స్యకారుల సంఘం నాయకులు బొమ్మరేణి శ్రీకాంత్, గుర్రం నరేష్, బొమ్మరేణి నరేందర్, ఉడుత సుభాష్, గుర్రం ముత్యం, పాల్గొన్నారు.

అభివృద్ధికి శఠగోపం..



ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనే సారంగ్‌పూర్ మండలంలోని అడెల్లి గ్రామంలో ఉన్న పోచమ్మ ఆలయం పేరున్న మహిమాన్విత పుణ్యక్షేత్రం. పోచమ్మ ఆలయానికి ప్రతి ఆదివారం 50 వేలకు పైగా భక్తులు వస్తుంటారు. మంగళ, బుధ, గురు, శుక్ర వారాల్లోనూ భక్తుల సందడి కనిపిస్తుంది. అంతటి భక్తుల రాకపోకలు ఉండే అడెల్లి ఆలయంపై అధికారుల పట్టింపు లేకుండా పోయింది. కీలక బాధ్యతలు చూడవలసిన ఆలయ ఈవో కంటికి కనిపించడం లేదు. నిత్యం విధుల్లో ఉండాల్సిన ఈవో చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

బాధ్యతలను విస్మరిస్తున్న ఆలయ ఈవో

- అందుబాటులో ఉండడు... సేవలను పట్టించుకోడు
- గండి రామన్న అదనపు బాధ్యతల పేరుతో డుమ్మా
- పోచమ్మ ఆలయంలో ఐదు సార్లు టెండర్ల వాయిదా

నిర్మల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అడెల్లి పోచమ్మ ఆలయం అభివృద్ధిలో కీలకం అయిన పలు దుకాణాల ద్వారా వచ్చే ఆదాయం ఆలయానికి రాకుండా పోతోంది. ఆలయ ఈవో ఆలయ దుకాణాల టెండర్ల నిర్వహణలో పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నిర్మల్ గండి రామన్న ఆలయానికి కూడా ఆయన ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అక్కడ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ప్యాలాలు, పుట్నాలు, టెంటు సామగ్రి, అద్దె, కొబ్బరికాయలు, ఆట బొమ్మలు, సీడీలు, ఇడుపుల పిల్ల, పూలదండలు సహా టోల్ టాక్స్ టెండర్లు పెట్టడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఏడాదికి రూ. 24 లక్షలకు పైగా ఆదాయం రావాల్సి ఉండగా అధికారి నిర్లక్ష్యం కారణంగా బాగా తగ్గుతోంది. ఇప్పటికే ఐదుసార్లు టెండర్లు వాయిదా పడగా ఆరో సారి కూడా జరిగే అవకాశం కనిపించడం లేదు. ఈ విషయంలో అనేకసార్లు అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఈవోపై ఉన్నాయి.

సేవల టికెట్లు రీసైక్లింగ్

అడెల్లి ఆలయంలో వివిధ ఆర్జీల సేవలకు సంబంధించి ఆలయ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పూజ టికెట్లు, అర్చన, అభిషేకం, కేశ ఖండనం, మేకలు, కోళ్ల బలి, వాహన పూజ టికెట్లు రీసైక్లింగ్ అవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ చైర్మన్‌తో పాటు డైరెక్టర్‌ను కూడా ఈవో నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కాగా టికెట్ల రీసైక్లింగ్ ఈవో కనుసన్నల్లోనే జరుగున్నాయనే విమర్శలు ఉన్నాయి.

మరో ఆలయానికి ఇన్‌చార్జ్...

అడెల్లి పోచమ్మ ఆలయ ఈవోకు నిర్మల్‌పట్టణంలోని గండి రామన్న ఆలయ బాధ్యతలు కూడా అప్పగించారు. దీంతో ఉన్నతాధికారులు అడిగితే... ఇక్కడ, అక్కడ ఉన్నానంటూ తప్పించుకు తిరుగుతున్నారన్న విమర్శలున్నాయి. సదరు అధికారి బాధ్యత వహిస్తున్న గండి రామన్న ఆలయంలో గోశాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. ఈ గోశాల నుంచి ఆవులు మాయమైపోయినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీసీ కెమెరాలు, సోలార్ పని చేయడం లేదు. అన్నదానం కూడా సరిగ్గా జరగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. గండి రామన్న సాయిబాబా ఆలయంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. దీంతో ఆలయానికి వచ్చే మహిళా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా ఈవోపై ఆరోపణలు వచ్చిన వెంటనే రాష్ట్రస్థాయిలో ఉన్న కొంత మంది ఎండోమెంట్ అధికారులకు ముడుపులను అందజేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగానే అధికారిపై వచ్చిన ఆరోపణలను రాష్ట్రస్థాయిలో గల ఉన్నతాధికారులు 'మామూలు'గా తీసుకుంటున్నారని చెబుతున్నారు.



గండి రామన్న ఆలయ ప్రాంగణంలో అస్తవ్యస్తంగా మరుగుదొడ్డి

నాపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం



రమేష్ ఆలయ ఈవో

విధులు సక్రమంగా నిర్వహించడం లేదని వస్తున్న ఆరోపణలు అవాస్తవం. విధులకు సక్రమంగా హాజరవుతూ ఇన్‌చార్జిగా ఉన్న ఇతర ఆలయంలో కూడా సక్రమంగానే విధులు నిర్వహిస్తున్నా. విగ్రహ ప్రతిష్ఠ పేరుతో చందాలు చేస్తున్న ఆరోపణలు మా దృష్టికి వచ్చింది. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం..

ఈవోపై చర్యలు తీసుకోవాలి...



భోజాగౌడ్, ఆలయ చైర్మన్

ఈవో పాలక మండలికి సహకరించడం లేదు. పోచమ్మ ఆలయం వద్ద పెత్తనం చేసే వ్యక్తులకు ఆలయ ఈవో వత్తాసు పలకడం వల్ల పెత్తనాన్ని కొనసాగిస్తున్నారు. పాలక మండలికి వ్యతిరేకంగా విధులు నిర్వహిస్తూ అధికారి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదు. విధులు సక్రమంగా నిర్వహించని ఈవోపై చర్యలు తీసుకోవాలని పై అధికారుల దృష్టికి తీసుకవెళ్లడం జరిగింది.

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

» కలెక్టర్ అభిలాష అభినవ్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్‌టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతినపరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పని చేయాలని సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులతో సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి వాస్ యోజన పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 98 శాతం మొక్కలు నాటినట్లు చెప్పారు.మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ విద్యాసంస్థలను సందర్శించాలని ఆదేశించారు. వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న అధికారులందరినీ ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ నెల 10వ తేదీన జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన ఉందని, అధికారులంతా తమ తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జడ్పీ సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలం పంటల సాగు నమోదు చేసుకోవాలి

దిలావర్‌పూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రైతులు వర్షాకాలంలో సాగు చేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి రైతు వారి పంట భూమి సర్వే నెంబర్‌లో ఏ పంట సాగు చేస్తున్న వివరాలను తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి నమోదు చేయించుకోవాలని కోరారు.

బాసర ఆలయంలో మహా సంప్రోక్షణ

» ఆర్జిత సేవలు పున:ప్రారంభం



బాసరాలయంలో సంప్రోక్షణ పూజలు నిర్వహిస్తున్న పండితులు

బాసర, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఆదివారం సంభవించిన రాహు గ్రస్త చంద్రగ్రహణం అనంతరం సోమవారం బాసర శ్రీ సరస్వతీ అమ్మవారి ఆలయం సహా ఉప ఆలయాలలో మహా సంప్రోక్షణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తదనుగుణంగా సోమవారం ఉదయం ఆలయ ద్వారాలను తెరచి, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, మహా సంప్రోక్షణం, ఆలయ శుద్ధి జరిపారు. అనంతరం అమ్మవారికి సుప్రభాతం, విశేష అభిషేకం, మహా నివేదన, నీరాజనం, మహా మంత్రపుష్పం వంటి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం అక్షరాభ్యాసాలు, ఆర్జిత సేవలు, దర్శనాలు భక్తులకు అనుమతులు ఇచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఆదివాసీల పక్షాన తీర్పు వస్తుంది

» ఆదివాసీలందరూ జంగుబాయి పెర్సపెన్ దేవతలను మొక్కాలి

» అన్ని రంగాల్లో ఆదివాసీలకు న్యాయం జరుగుతుంది: సోయంబాపురావు



మాట్లాడుతున్న మాజీ ఎంపీ సోయం బాపురావు

కడెం, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కడెం మండలం నర్సాపూర్ గ్రామంలో రాజ్‌గోండు సేవా సమితి గొండ్వాన పంచాయతీ రాజ్ సభలో ముఖ్య అతిథిగా సోయం బాపురావు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి నివేదిక ఇచ్చిన సుప్రీంకోర్టు లంబాడి లిస్టులు కాదని తీర్పు రానున్నదని అలాగే మణిపూర్‌లో కూడా ఎస్టీలు కాదని తీర్పు వచ్చింది. అలాగే మహారాష్ట్రలో ఇంకా అనేక రాష్ట్రాలలో కొన్ని తెగలపై సుప్రీంకోర్టు ఎస్టీలు కాదని కొన్నితెగలపై తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో సీడం అర్జున్ గొండ్వాన గోండు మహాసభజాతీయ ఉపాధ్యక్షుడు,మంగం విషంరావు ప్రధాన కార్యదర్శి కోరం గా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, శడమాకి ఆనంద్‌రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు,శ్యామ్ రావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, కొమరంభీం జిల్లా పంచాయతీరాజ్ సెంటర్ జిల్లా మేడి కుర్సెంగా మోతిరాం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు వెడమకొద్దు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిలాబాద్ గుణింతరావు, కొమరం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, జిల్లాసంయుక్త కార్యదర్శి పత్రం రాజేశ్వర్, నిర్మల్ జిల్లా ఆత్రం భీమ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెడమ పరశురాం, మండల ఉపాధ్యక్షుడు శంకర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు లింగారావు, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిపటేళ్ల సార్ మేడిలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : భూమన్న

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అన్నివేళలా కృషి చేస్తుందని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్. భూమన్న యాదవ్ అన్నారు. ప్రభుత్వం విద్యా వాలంటీర్లను నియమించాలని తద్వారా గుణాత్మక విద్య సాకారం అవుతుందన్నారు.

నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



ఎన్‌సీసీ విద్యార్థినిని అభినందిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులంతా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా జుమ్మేరాత్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులు అధికారులకు స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సెప్టెంబరు ఒకటవ తేదీ నుంచి వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్య వల్ల మనిషి ప్రయోజకుడిగా మారుతాడని వివరించారు. విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, అంకిత భావం, స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని తెలిపారు. పలు నీతి కథల ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపారు. అనంతరం వారోత్సవ కార్యక్రమాలలో నిర్వహిం చిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, బహుమతులను అందజే శారు.ఈ కార్యక్రమంలో డీఈవో డి. భోజన్న, డీఆర్డీవో విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, ఎంఈవో నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్,ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విహార యాత్రలో విషాదం

» భర్త కళ్ల ముందే ప్రాణాలు కోల్పోయిన భార్య

» నేపాల్ పర్యటనలో భైంసా మహిళ హఠాన్మరణం

» తిరుగు ప్రయాణంలో పాట్నాలో గుండెపోటు

» ఆసుపత్రికి తరలిస్తుండగా మృత్యువాత



మృతి చెందిన బచ్చువార్ సంగీత(ఫైల్)

భైంసా, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసా నుంచి నేపాల్ దేశ విహార యాత్రకు వెళ్లిన పర్యాటక బృందంలో అనుకొని ఘటన చోటు చేసుకుని ఆనంద యాత్ర విషాదంగా మారింది. గత నెల 28న భైంసా పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన 12 జంటలు కలిసి నేపాల్ పర్యటనకు వెళ్లారు. తిరుగు ప్రయాణం కోసంగాను వీరందరూ ఆదివారం రాత్రి బీహార్ రాష్ట్రంలోని పాట్నాకు చేరుకుని రైల్వే స్టేషన్ సమీపంలోని లాడ్జిలో బస చేశారు. సోమవారం మధ్యాహ్నం వేళలో పాట్నా నుండి బల్లార్షకు రైలు ద్వారా వచ్చేందుకుగాను సిద్ధమయ్యారు. లగేజీ సర్దుకున్న పర్యాటక బృందం లాడ్జీ ముందర భాగంలోని హోటల్‌లో టీ తాగేందుకు గాను వెళ్లారు. అక్కడి హోటల్ ముందు టీ తాగుతుండగా పర్యాటక బృందంలోని బచ్చువార్ సంగీత (40) గుండెపోటు బారిన పడి ఒక్క సారిగా కుప్పకూలి కింద పడిపోయి అపస్మారక స్థితికి చేరుకుంది. ఆమెతో పాటు అక్కడే టీ తాగుతున్న భర్త బచ్చువార్ మహేష్ , పర్యాటక బృందంలోని ఇతర సభ్యులు సంగీత కింద పడిపోయిన విషయాన్ని గుర్తించారు. వారందరూ తేరుకుని బచ్చువార్ సంగీతకు సీపీఆర్ చేస్తూ హుటాహుటిన రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కళ్ల ముందే భార్య మృతి చెందడంతో భర్త బచ్చువార్ మహేష్ తీవ్ర విషాదంలో మునిగిపోయాడు. క్షణాల్లో జీవిత భాగస్వామిని కోల్పోయిన బచ్చువార్ మహేష్ భార్య మృతదేహంపై రోధించిన తీరు పర్యాటక బృందంలోని సభ్యులందరినీ కంట తడి పెట్టించింది. పర్యాటక బృందంలోని సభ్యులు సైతం బచ్చువార్ సంగీత మృతి చెందడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. 12 రోజుల పాటు ఆనంద సాగరంలో కొనసాగిన విహార యాత్ర బచ్చువార్ సంగీత హఠాన్మరణంతో విషాద యాత్రగా ముగిసిపోయింది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో బచ్చువార్ సంగీత మృతదేహంతో భర్త మహేష్, పర్యాటక బృందంలోని పలువురు సభ్యులు అంబులెన్స్ ద్వారా భైంసాకు పయనమయ్యారు.మంగళవారం ఉదయం వేళలో మృతదేహం భైంసాకు చేరుకునే అవకాశం ఉంది. పర్యాటక బృందంలోని మిగతా సభ్యులు రైలు ద్వారా భైంసాకు తిరుగు ప్రయాణం చేపట్టారు.

యూట్యూబ్ చానల్‌పై ఫిర్యాదు



యూట్యూబ్ చానల్‌పై ఫిర్యాదు చేస్తున్న యువకులు

బాసర, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బాసర పుణ్యక్షేత్రంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ యూట్యూబ్ ఛానల్‌పై స్థానిక యువకులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చదువులమాత సరస్వతీ కొలువై ఉన్న బాసర పుణ్యక్షేత్రం పై పనిగట్టుకొని వరుసగా వీడియోలు చేస్తున్నారని ఆరోపించారు. బాసర అమ్మవారి గుడికి సంబంధం లేనిప్పటికి దేవస్థానానికి ముడిపెట్టి భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా వార్తలు ప్రసారం చేస్తున్నారని అన్నారు. గ్రామ యువకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫైలేరియా వ్యాధిపై అవగాహన

సోన్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాదాపూర్ గ్రామంలో సోన్ పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో లిప్రా ఇండియా సొసైటీ వారు ఫైలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫైలేరియా వ్యాధి ఎలా సంభవిస్తుంది, వ్యాధి సోకితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేస్తారు.అందుకే ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పురుషోత్తం, కిషన్‌రావు లెప్రాసొసైటీ ఫిజియో థెరపిస్ట్‌స్రవంతిఓఆర్‌డబ్ల్యూ, ఆశా వర్కర్స్ పద్మ, దీన, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల విభాగానికి స్పందన

కుంటాల,సెప్టెంబరు, 8(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రం కుంటాలస్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాఫిర్యాదుల విభాగాన్ని నిర్వహిం చారు. ఇట్టిఫిర్యాదుల విభాగానికి పలు గ్రామాల నుంచి పలు సమస్యలతో కూ డిన దరఖాస్తులను ప్రజలుఅందజేయగా అధికారులు వాటిని స్వీకరించారు. సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నతాదికారులకు నివేదించనున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌కమల్‌సింగ్, ఎంపీడీవో, ఎంపీవో రహీం ఉన్నారు.

ఓటరు జాబితాలో తప్పులు సరిదిద్దాలి

నర్సాపూర్(జి), సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నర్సాపూర్ మండలం చాక్‌పల్లి గ్రామ పంచాయతీలో ఓటరు జాబితాలో పెద్ద ఎత్తున పొరపాట్లు ఉన్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓటరు జాబితా ముసాయిదాను పరిశీలించినప్పుడు చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి చెందిన డూప్లికేట్ ఓట్లు అధికంగా ఉన్నాయని స్థానికులు గమనించారు. ఈ విషయమై సయ్యద్ కలీం, జాదవ్ మోతిలాల్ పటేల్‌తో పాటు ఇతర గ్రామస్థులు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కార్యదర్శికి ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ పొరపాట్లకు స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్‌వో) సరిగ్గా విధులు నిర్వర్తించకపోవడమే కారణమని వారు ఆరోపించారు. ఇప్పటికే 77 అప్లికేషన్లు ఆన్‌లైన్ (ఫారం-07) ఆఫ్ లైన్ ద్వారా ఎన్నికల కమిషన్‌కు పంపినట్లు వారు తెలిపారు. పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియ కోసం ఈ ఓటరు జాబితాలో మార్పులు చేయాలని వారు కోరుతూ నిర్మల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఓటరు జాబితాను సరిదిద్దాలని వారు డిమాండ్ చేశారు.

ఓటరు జాబితా ముసాయిదా పరిశీలన

కుంటాల,సెప్టెంబరు, 8(ఆంధ్రజ్యోతి):త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటరు జాబితా ముసాయిదాను సోమవారం అధికారులు పలు పార్టీ ప్రజాప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వనజ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీల నాయకులతో ఈ జాబితాను పరిశీలించి వారు తెలియజేసిన అభ్యంతరాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ నెల 10వ తేదిన పూర్తి స్థాయి ఓటరు జాబితాను విడుదల చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

పార్‌పెల్లిలో రెవెన్యూ, మైనింగ్ ఇన్‌స్పెక్టర్ల పర్యటన

నిర్మల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని లక్ష్మణచాంద మండలంలో పార్‌పెల్లి గ్రామంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి, మైనింగ్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ రావులు సోమవారం పర్యటించారు. అక్రమంగా మొరం తవ్వుతూ తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్థుల ఫిర్యాదు, ఆందోళనల నేపథ్యంలో పరిస్థితిని పరిశీలించారు. అక్రమ మొరం తరలిస్తున్నారన్న విషయం అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ గత రెండు రోజులుగా ఎవరు స్పందించకపోవటం, పట్టించుకోకపోవటం లేదన్న ఆరోపణలతో పార్‌పెల్లి గ్రామస్థులంతా కలిసి అక్రమంగా మొరం తవ్విన జేసీబీ, మొరం తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గ్రామంలోకి తెచ్చి ఉంచిన వార్తలు పత్రికలలో వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ పర్యటన చేసినట్లు వారు తెలిపారు.

ఆదుకున్న బీమా పాలసీ

నిర్మల్,సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచాంద మండలం పార్‌పెల్లి తండా గ్రామానికి చెందిన శ్రీనివాస్ (ఏఈవో) ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. కాగా ఆయనకు హెచ్‌డీఎఫ్‌సీ నిజామాబాద్ బ్రాంచ్‌లో ఒక లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉండటం కారణంగా జీవిత బీమా రూ. 50 లక్షలు మంజూరైంది. మంజూరైన రూ. 50లక్షల చెక్కును బ్రాంచ్ మేనేజర్ పరుశు రాములు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏబీఎం గంగాధర్, అడ్వైజర్ అల్లం శ్రీకాంత్, తదితరులున్నారు.

విరిగిన విద్యుత్ స్తంభాలు

● రహదారిపై విద్యుత్‌వైర్లకు వాహనం తగిలి మూడు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి

● బజార్‌హత్నూర్ గ్రామంలో అర్ధరాత్రి ఘటనతో తప్పిన ప్రమాదం



విరిగిన విద్యుత్ స్తంభం

బజార్ హత్నూర్ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి రహదారిపై వెళుతున్న వాహనానికి తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు తగిలి మూడు విద్యుత్ స్తంభాలు పడిపోగా పెను ప్రమాదం తప్పిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసు కుంది. బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఇచ్చోడ-సోనాల ఆర్ అండ్‌బీ ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ వైర్లకు గుర్తు తెలియని వాహనం తగలడంతో మూడువిద్యుత్ స్తంభాలు పడిపోయాయి. దీంతో అర్ధరాత్రి నుంచి మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపో యింది. పూర్తిగా అంధకారంలో నెలకొనడంతో బజార్‌హత్నూర్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా బస్టాండ్ సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు కిందకి వేలాడుతున్నాయని, వాటిని పైకిలేపి సరిచేయాలని గ్రామస్తులు, ప్రయాణికులు విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు అంటున్నారు. విషయం తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది ప్రమాద స్థలానికి జేఎల్ఎం సాయి, సిబ్బంది లక్ష్మణ్, పెట్రోలింగ్ పోలీసులు శ్రీధర్ రెడ్డి, స్థానికులు మరమ్మతులు చేపట్టి తాత్కాలికంగా విద్యుత్‌ను సరఫరా చేశారు. రాత్రి వేళ సమయం కావడంతో రోడ్డుపై జన సంచారం లేదని అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఆదర్శప్రాయం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రిటైర్డ్ ప్రొఫెసర్

మావల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శప్రాయం అని రిటైర్డ్ ప్రొఫెసర్ సల్ల విజయబాబు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కేఆర్కే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో మండలం విద్యాధికారి సోమయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులను సన్మానించారు. అంతకు ముందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ దేశానికి భావిభారత పౌరులను తీర్చి దిద్దే వారే గురువులన్నారు. ఒక డాక్టర్, ఇంజనీర్, శాస్త్రవేత్తల విజయం వెనక గురువే ఉంటారన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువే ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి బాల్య దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏసీటీఓ మహేష్‌కుమార్, ఎంఈఓ సోమయ్య, ప్రధానోపాధ్యాయులు నర్రా నవీన్ యాదవ్, ఉపాధ్యాయులు నీలమ్మ, శృతి, శ్రావణి, శ్రీరామ్, సునీత కిరణ్, కిషోర్, చాత్రో పాధ్యాయులు మల్లికార్జున్, నివాస్, జ్ఞానేశ్వర్, కార్తీక్, పాల్గొన్నారు.

ప్రజావాణిని వినియోగించుకోవాలి



దరఖాస్తులు తీసుకుంటున్న తహసీల్దార్ కలీం

నేరడిగొండ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కలీం అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఉన్న సమస్యలను.ఇక్కడే పరిష్కారించేందుకు ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 10.30 గంటల నుండి 1.30 గంటలకు వరకు మండల ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మణ్, ఏఈవో కృష్ణవేణి, ఎంఆర్ఐ నాగోరావ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోల్తా పడిన లారీ

నేరడిగొండ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుప్టి గ్రామం వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఆయిల్ డ్రమ్ములను సరఫరా చేస్తున్న లారీ బోల్తా పడింది. దీంతో జాతీయ రహదారిపై వందలాది ఆయిల్ డ్రమ్ములు రోడ్డుపై దొర్లడంతో ఆయిల్ పూర్తిఆ రోడ్డుపై వ్యాపించడంతో నాలుగు వరుసల రహదారిపై ఒక వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్ఐ ఇమ్రాన్ సంఘటన స్థలానికి చేరుకుని మరో వైపు నుంచి ట్రాఫిక్‌ను పునరుద్దరించారు. ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్‌లు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే

నేరడిగొండ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో గల జవహర్ నగర్ గ్రామ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని జవహర్‌నగర్ కాలనీ వాసులు సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిశారు. జవహర్ నగర్ కాలనీ చెరువుకట్ట (దేగామ ప్రాజెక్టు) పక్కనే ఉందని, భారీ వర్షాల కారణంగా చెరువుకట్ట ఎప్పుడు తెగిపోతుందోనని ఆందోళన చెందుతున్నామన్నారు. ఏదైనా దుర్ఘటన జరగముందే తమను సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

తలమడుగు , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సాయిలింగి కస్తూర్బా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ అర్చన కోరారు. సోమవారం మండలంలోని సాయిలింగి గ్రామంలో మిషన్ శక్తి సంకల్ప (హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్), స్త్రీ, శిశు, వికలాంగులు సీనియర్ సిటిజన్స్ శాఖ ఆధ్వర్యంలో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా చట్టాలపై అవగాహనలో భాగంగా సాయి లింగి బాలికల పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించారు.

'నాలుగు గంటల వరకు అనుమతి'

బోథ్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని మంగళవారం ఉదయం నాలుగు గంటలకు పూర్తి చేయాలని బోథ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీ సాయిలు పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమం పై సోమవారం మార్కెట్ యార్డులో వివిధ మండపాల వారితో పోలీసు అధికారులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు మంగళవారం సాయంత్రం వరకు అనుమతులు ఇవ్వాలని విన్నవించారు. అయితే మంగళవారం ఉదయం 4 గంటల వరకు మాత్రమే అనుమతులు ఉంటాయని ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు ఉంటాయన్నారు. సోమవారం రాత్రి 8 గంటల నుంచి శోభాయాత్ర ప్రారంభం అవుతుండడంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. వీడియో నిఘా నీడన 50 మంది పోలీసు సిబ్బంది పహారా మధ్య నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మౌలిక వసతుల కల్పన కోసం కృషి



మాట్లాడుతున్న ఎంపీడీవో శేఖర్

నేరడిగొండ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆది కర్మ యోగి అభియాన్‌లో భాగంగా మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు మండల నోడల్ అధికారి శేఖర్ అన్నారు. సోమవారం నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామంలో కమ్యూనిటీ సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు వనరుల గుర్తింపు పై సూచనలు ఇచ్చారు. మండల నోడల్ అధికారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల సమ న్వయంతో గిరిజన గ్రామాలలో పేరుకు పోతున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ మాస్టర్ ట్రైనీ తానాజీ, గ్రామ ఫంక్షనరీస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతు



బీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో పిచికారి చేస్తున్న పుట్ట పంచి భాయి

భీంపూర్ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అలాగే వ్యవసాయం పనుల్లో కూడా వారి పాత్ర కీలకమే అయితే కలుపు నివారణ నాగళ్ళు, పురుగు మందుల పిచికారి లాంటి కఠినమైన పనులు మాత్రం ఈ ప్రాంతంలో మగవారే చేయటం చూస్తుంటాం. అందుకు భిన్నంగా ఆదిలాబాద్ జిల్లా బీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో చిన్న కారు మహిళా రైతు పుట్ట పంచి భాయి శుక్రవారం తన చేనులో పురుగు మందు పిచికారి చేస్తూ కనిపించింది. కొన్నాళ్ళ క్రితం ఈమె భర్త మరణించగా తనకు ఉన్న మూడు ఎకరాల్లో అన్ని తానై పంటలు తీస్తుంది. ఈమె మహిళ రైతులకు కూడా ఆదర్శమే.

'యువకులకు రుణాలు మంజూరు చేయండి'

భీంపూర్ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం యువకుల ద్వారా రాజీవ్ యువ వికాసం ద్వారా లోన్‌ల దరఖాస్తులు తీసుకొని నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు ఒక్కరికి కూడా లోన్స్ మంజూరు చేయకపోవటం విడ్డూరమని బీజేపీ మండల అధ్యక్షుడు అంకం అశోక్ అన్నారు. ఆయన బీజేపీ నాయకులతో కలిసి బీంపూర్ ఎంపీడీవో గోపాల కృష్ణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తులు చేసుకున్న యువతకు లోన్‌లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుర్ల నారాయణ, నాయకులు వెంకటేష్, సంద భోజన, సంజీవ్, హన్మండ్లు, బేరు, సాంబజి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బడిభవనం లేక ఊరిపటేల్ వరండానే దిక్కు



ఊరిపటేల్ ఇంటి ఆవరణలో చదువు నేర్పిస్తున్న ఉపాధ్యాయుడు

నార్నూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు విద్య నేర్చుకోవాలంటే వారికి అన్ని మౌలికవసతులుంటేనే వారు నేర్చుకుంటారు. కాని ప్రభుత్వం ఆదివాసీ గిరిజన గ్రామాలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కొన్ని గ్రామాలకు అసల బడి వభవనాలు లేవు. ఇదే పరిస్థితి తాజాగా అర్జునీ గ్రామ పంచాయతీ దర్ముగూడలా ఉంది ఐటీడీఏ ద్వారా టీడబ్ల్యూపీఎస్ పాఠశాల ఉన్న బడిభవనం లేక విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఊరి గ్రామ పటేల్ ఇంటి ఆవరణలో విద్య నేర్పిస్తున్నారు. 10 మంది విద్యార్థులు విద్యనేర్చుకుంటున్నారు. ఐటీడీఏ పీవో బడి భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన యువకులు

ఇచ్చోడ, సెప్టెంబరు, 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడేగామ(కే) గ్రామానికి చెందిన బైరివిలాస్ పదిహేనులరోజుల కిత్రం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. బాధిత కుటుంబపరిస్థితులను చూసిన గ్రామయువత ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమకు తోచినంత విరాళాన్ని అందించి రూ.60633 నదగును జమచేసి బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. గ్రామంలో ఎవరికీ ఆపద వచ్చిన అండగా ఉంటామన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల్లో భక్తుల పూజలు

తాంసి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం నుంచే ఆయా గ్రామాలలోని ఆలయాలు భక్తులతో సందడిగా కనిపించాయి. ముఖ్యంగా వడ్డాడి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు. శివుడికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. పిల్లాపాపలతో పాటు తమకు పంటలు అనుకూలంగా పండాలని శివుడిని వేడుకున్నారు. కప్పర్ల, పొన్నారి, హస్నాపూర్, సావర్గావ్, గిరిగావ్, వామనా నగర్ గ్రామాలలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు పండ్లు, వస్త్రాలను కూడా దానం చేశారు.

'బదిలీలు సహజం'

తాంసి , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగంలో బదిలీలు సహజమేనని కానీ మంచి చేసిన అధికారిని ఎన్నటికీ మరువలేరని పలువురు వక్తలు అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా తాంసి మండలంలోని కప్పర్ల గ్రామీణ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌కు సోమవారం వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆయనను పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొని యాడారు. బ్యాంకుకు వచ్చే వారి పట్ల ఆయన ప్రవర్తించిన తీరు అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు కొడాల మహేందర్, అశోక్, ప్రభాకర్, గంగయ్య, పోచన్న తదితరులు ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి : ఎమెల్యే



ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వడూర్ గ్రామస్థులు

నేరడిగొండ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం భీంపూర్ మండలంలోని వడూర్ గ్రామస్తులు నేరడిగొండ మండల కేంద్రంలో గల బోథ్ ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌ను కలిసి భూ సమస్యలను వివరించారు. 40 ఏళ్లుగా భూమి పట్టా కాలేదని తెలిపారు. దీనిపై స్పందించిన త్వరలోనే పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణ రెడ్డి రైతులు ఉన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళం

బోథ్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మానసిక ప్రశాంతతకు మనిషి సన్మార్గంలో ప్రయాణించేందుకు భక్తి మార్గం అవసరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానందం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పార్డీ కే గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి దక్షిణ మధ్య బోర్డు మాజీ సభ్యులు జీవీ రమణ ఆర్థిక సాయం బీజేపీ జిల్లా అధ్యక్షుడు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి జీవితాన్ని మార్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ బోరే రవీందర్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఖోలిపుర ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం వారికి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. సుస్థిర భవిష్యత్తు రూపకల్పన కోసం అవసరమైన జ్ఞానం, విలువలు, నైపుణ్యాలు ప్రతి ఒక్కరికి అందజేయడమే లక్ష్యమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద అశోక్ తెలిపారు.

'గురువుల సేవలు మరువలేనివి'

సిరికొండ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమాజంలో గురువుల సేవలు మరువలేనివి అని ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందూర్ మహేందర్ అన్నారు. ఇటీవల ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రిమ్మ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బాబుసింగ్‌ను మహేందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి విద్యార్థికి జ్ఞాన సంపద ఉపాధ్యాయుల ద్వారానే వస్తుందన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి జ్ఞానం, మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తారని, వారి సేవలు సమాజ అభివృద్ధికి పునాది వంటివి, కాబట్టి వాటిని ఎప్పటికీ మరువలేము అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చండి



వినతిపత్రం ఇస్తున్న చింతగూడ గ్రామస్తులు

బోథ్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన డబుల్‌బెడ్‌రూమ్ లబ్ధిదారులు సోమవారం తహసీల్దార్ సుభాష్ చంద్రను కలిసి తమ గ్రామానికి మంజూరైన 25 డబుల్‌బెడ్ రూమ్‌లను ఇందిరమ్మగా మార్చాలని కోరారు. అయితే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. కాగా గతంలో మంజూరైన డబుల్‌బెడ్ రూములు అర్థాంతంగా నిలిచిపోయాయి. నిధులు రాక కాంట్రాక్టర్ చేతులెత్తేశారు.

ఓటరు జాబితా ప్రదర్శన

బోథ్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను ప్రదర్శించామన్నారు. అయితే ఏవైనా తప్పులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు అబూద్ ఎలుక రాజు, జక్కుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం రాజకీయ పార్టీ మండల నాయకులతో ఎంపీడీఓ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్వహించగా ఈ సమావేశానికి అన్ని పార్టీల నాయకులు హాజరై ఓటరు జాబితాను పరిశీలించారు. రాబోవు మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం రూపొందించిన జాబితాను అధికారులు మా ముందు ప్రదర్శించడం జరిగింది. సమావేశంలో ఎంపీవో లక్ష్మణ్, ఏపీవో వసంత్ రావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావ్, బీఆర్ఎస్ నాయకుడు సాబ్లే సంతోష్ సింగ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నాయకుల జోలికి వస్తే ఊరుకోం

బోథ్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతున్న తమ గిరిజన ఆదివాసి నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు ఎమ్మెల్యే తిలగం వెంకటరావుల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆదివాసి నాయకులు హెచ్చరించారు. కొమరం భీమ్ విగ్రహానికి సోనాల మండల కేంద్రంలో పాలాభిషేకం చేసిన అనంతరం ఆదివాసి పార్టీ బీ రాయి సెంటర్ పరిధిలోని నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నాయకులు పోరాడుతున్నారన్నారు అంతేగాక వలస లంబాడీలకు తాము వ్యతిరేకం అనేది గుర్తించాలన్నారు. వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు లాలు రామ్ జుగ్నాక్ మారుతి, మాజీ సర్పంచ్ రాజు, గోవిందరావు పటేల్, జైతూ పటేల్, భూమన్న, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తా

బోథ్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనుగుట్ట గ్రామంలో రానున్న సంవత్సరం చేపట్టనున్న అఖండజ్యోతి కార్యక్రమానికి షెడ్డు నిర్మాణం కోసం తనవంతుగా 50 వేల రూపాయలు అందిస్తానని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కనుగుట్ట గ్రామాన్ని సందర్శించి గ్రామంలో గణేష్ మండపాలలో ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. శ్రావణమాసంలో గ్రామంలో శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అందుకు అవసరమైన షెడ్లు మరుగుదొడ్లు నిర్మాణం కోసం సహకరించాలని మాజీ ఎంపీపీ విన్నవించారు. స్పందించిన ఆయన స్థానిక శాసనసభ్యులు అనిల్‌తో మాట్లాడి షెడ్ నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు.

ప్రజావాణిలో ప్రజా సమస్యలకు పరిష్కారం

బోథ్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సోనాల మండల తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమంలో ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి ఉన్నారు.

మొదలైన పంట నమోదు కార్యక్రమం



పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాంద(టీ) గ్రామంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ (పంట నమోదు కార్యక్రమం) ప్రక్రియను సోమవారం మండల వ్యవసాయ అధికారి నగేష్ రెడ్డి పరిశీలించారు. రైతులు తమ వ్యవసాయ భూములలో వేసిన పంటలను వ్యవసాయ అధికారుల ద్వారా నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా వారు రైతులకు తెలిపాలన్నారు.. పంట నమోదు కార్యక్రమం ద్వారానే రైతులకు సంబంధించిన పంటను కొనడం జరుగుతుందని, ఒకవేళ పంట నష్టం జరిగినా పంట నమోదు కార్యక్రమంలో నమోదైన వివరాల ప్రకారమే రైతులకు పంట నష్టం చెల్లించడం జరుగుతుందని కాబట్టి రైతులు తమ పంట పొలాలలో వేసిన పంటను ఖచ్చితమైన వివరాలు తెలుపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నగేష్ రెడ్డి, ఏఈఓ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

తలమడుగు, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజావాణి ఏర్పాటు చేసిందని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రజలు చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం సతమతమవుతున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కలెక్టర్ ప్రతి మండల కేంద్రంలో ప్రజావాణి ఏర్పాటు చేసిందని వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ముఖ్యంగా రైతులు భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇందులో డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, రెవెన్యూ అధికారులు రోహిదాస్, అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటలో ఆదివాసీ కొలాం విద్యార్థులు

● చదువుకు దూరం



డ్యాం వద్ద చేపల వేట చేసి నిలబడిన చిన్నారులు

నార్నూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పాఠ్యపుస్తకాలు పట్టి విద్య నేర్చుకునే చిన్నా రులకు గ్రామంలో బడి అంగన్‌వాడీ సెంటర్ లేనందున అట్టి కొలాం ఆదివాసీ పిల్లలు దగ్గరలో ఉన్న వాగులో నిత్యం ప్రతిరోజు చేపలవేట కు వెళ్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా విద్యపట్ల కఠిన నిర్ణయాలు తీసుకున్న ఆదిలా బాద్ జిల్లా నార్నూర్ మండలం ఎంపల్లి గ్రామ పంచాయతీ కొలాంగూడ గ్రామంలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముందే భారీ వర్షాలు కురుస్తు న్న వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. అనుకోకుండా ఏదైనా సంఘటనలు జరిగితే దీనికి ఎవరు బాధ్యులు అనే చర్చలు ఆదివాసీ ప్రజలు జరుగుతు న్నాయి. ఆదివాసులు ప్రజలు అభివృద్ధి కోసం ఐటీడీఏ ద్వారా ప్రత్యేక ఐఏఎస్ అధికారి నియమించి ప్రాంత వాసుల సమ స్యలు పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం సహ కరిస్తుంది. ఐటీడీఏ ప్రభుత్వ కార్యాలయానికి 30 కిలో మీటరు దగ్గర ఉన్న గ్రామంలో 10 కుటుం బాలు నివాసం ఉంటాయి. 20కి పైగా జన సంఖ్య ఉన్నది. వీరికి జీవనాధారం కేవలం పం ట పొలాల. కుటుంబ సభ్యులు పొలాల్లో వెళ్తే చిన్న పిల్లలు ఇలా వాగు దగ్గరా చేపలు, ఎం డ్రికాయలు పడుతున్నారు. గ్రామంలో ప్రభుత్వ అధికారులు రారు మా సమస్యలు వినారు కొలాం ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ పిల్లల భవిష్యత్తు విద్యతోనే సాధ్యం కాబట్టి ప్రభుత్వ బడి, అంగన్‌వాడీ సెంటర్ ఏర్పాటు చేసి విద్య అందించే దిశగా మాకు ఐటీడీఏ పీఓ సహకరించాలి కొలాం గ్రామస్తులు కోరుతున్నారు.

బాసర క్షేత్ర అభివృద్ధిపై ముందడుగు

- మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష
- సమగ్ర ఉండాలనే సూచన
- అర్చకుల సూచనలు తీసుకోవాలని ఆదేశం

బాసర, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చదువుల మాత సరస్వతీ దేవి కొలువై ఉన్న బాసర క్షేత్ర అభివృద్ధి పై మరో ముందడుగు పడింది. ఇటీవలే ఆమోదం కోసం మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి వద్దకు దేవాదాయ శాఖ అధికారులు పంపిన విషయం తెలిసిందే. బాసరతో పాటు మరో ఆధ్యాత్మిక కేంద్రం మేడారం మాస్టర్‌ప్లాన్ సంబంధించిన పనులపై చర్చించారు. ప్రణాళిక సమగ్రంగా ఉండాలని భవిష్యత్తు దృష్టిలో ఉంచుకోని రూపొందించాలని సూచించినట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క , పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదా య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రమయ్యార్, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమీక్షలో మేడారాం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు సీఎంకు వివరించారు. అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లలను పరిశీలించిన సీఎం పూర్తిగా సహజ సిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్ పార్కింగ్ వసతులు ఉండాలని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు జరగాలని చెప్పారు.

● ఇప్పటికే బాసర ప్లాన్ సిద్ధం. .

బాసర పుణ్యక్షేత్రం అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ మాత్రం ఇప్పటికే సిద్ధమైందని పలుమార్లు సరి చేసి రూపొందించారు. దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ నిపుణులతో మాస్టర్ ప్లాన్‌ను బాసర అమ్మవారి క్షేత్రానికి మార్గదర్శకులైన శృంగేరి పీఠం పీఠాధిపతులు పరిశీలకు తీసుకెళ్లారు. వారి సూచనలతో మరికొన్ని మార్పులు చేసి తుది మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. ఇప్పుడున్న ఆలయాన్ని, ప్రాకార మండపాలను భవిష్యత్తు అవసరాలకు దృష్టిలో ఉంచుకొని విస్తరించారు. బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌కి సంబంధించి ఇక మార్పులు చేసేది ఏమి లేదని అభిప్రాయం దేవస్థాన వర్గాల నుండి వ్యక్తం అవుతుంది. ముఖ్యమంత్రి ఆమోదిస్తే పనులు ప్రారంభమే తరువాయని అభిప్రాయాన్ని వ్యకం చేస్తున్నారు.



బాసర అమ్మవారి నిలయం

● పనులు ప్రారంభం ఆలస్యమైతే కష్టమే...

అమ్మవారి ఆలయం ఎప్పుడు నిర్మాణ పనులు మొదటి దశలో చేపట్టేందుకు దేవస్థాన అధికారులు నిర్ణయించారు. ఈ పనులే మాస్టర్ ప్లాన్‌లో ప్రాధన్యత అంశంగా చేర్చారు. ఆలయాన్ని విస్తరిస్తే ఇరుకుగా ఉన్న ప్రధాన ఆలయాన్ని నిర్మిస్తే చాలా వరకు సమస్యలు తొలగిపోనున్నాయి. రద్దీకనుగుణంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఆలయ విస్తరణ పనులు ప్రాధాన్యతగా తీసుకొని మొదటి విడదలు చేపట్టేలా ఉన్నారు. ఈ పనులు పూర్తి కావాలంటే కనీసం రెండేళ్ల సమయం పడుతుంది. 2027 ఆగస్టు నెలలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. మాస్టర్ ప్లాన్ పనులు ఇప్పుడు మొదలు పెడితేనే గోదావరి పుష్కరాల సమయానికి పూర్తిచేసే అవకాశం ఉంటుంది. ఆలస్యం జరుగుతే పనులు కాక ప్రతి రోజు లక్షలాదిమంది వచ్చే గోదావరి పుష్కరాల్లో కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. అందుకే ముందు నుండి ముథోల్ ఎమ్మెల్యే రామరావుపటేల్ గోదావరి పుష్కరాలంకంటే ముందుగానే పనులు పూర్తయ్యేలా బాసర క్షేత్ర అభివృద్ధి పనులు చేపట్టాలని అసెంబ్లీ వేదికగా సూచించారు. ఈదిశగా ఆలోచించి అధికారులు పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కో రుతున్నారు.



బాసర మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న శృంగేరి పీఠాధిపతులు(ఫైల్)

ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లు ఉండకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ అబిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లు ఉండకుండా చర్యలు చేపడతామని, ఒకరు ఒకటి కంటే ఎక్కువ కేంద్రాల్లో ఓటరుగా ఉన్నట్లయితే వెంటనే తొలగిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 4,49,302 మంది ఓటర్లు ఉన్నారని, వారి సౌకర్యార్థం 892 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్క బూత్‌లో 700-800ల మందికి మించి ఓటర్లు ఉంటే అదనపు పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని పార్టీ ప్రతినిధులను కోరారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు లేవనెత్తిన అనేక అంశాలపై అధికారులు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జడ్పీ సీఈవో గోవింద్, డీపీవో శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో తుది వరద నష్టం నివేదికలను వెంటనే సిద్ధం చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించినందున ఆయా ప్రాంతాల్లో సంభవించిన వరద నష్టానికి సంబంధించి నియోజకవర్గాల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అబినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వరద నష్ట నివేదికలకు సంబంధించిన వివరాలపై సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయా మండలాల్లో వరదల కారణంగా సంభవించిన పంట నష్టం, ఫస్ట్ నష్టా నికి సంబంధించి స్పష్టమైన నివేదికలను సమర్పించాలన్నారు. ఇప్పటికే వరద రాష్ట్ర అంచనాలను సిద్ధం చేసినట్లయితే, ఎన్డీవోతో అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యత దినోత్సవ ర్యాలీ

నర్సాపూర్(జి),సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి):అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అద్భుతమైన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని చూసిన స్థానిక ప్రజలు కూడా అక్షరాస్యత ప్రాముఖ్యతను గ్రహించి, విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండలంలో అక్షరాస్యత ఉద్యమానికి మరింత ఊపునిచ్చింది.

నిధుల అక్రమాలపై విచారణకు డిమాండ్

నర్సాపూర్(జి), సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో రైతు బీమా పథకం నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలతో రైతు బీమా సొమ్మును కొందరు కాజేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్‌టీఐ కార్యకర్త సయ్యద్ కలీం నిర్మల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వివిధ పార్టీ నాయకులతో సమావేశం

సారంగాపూర్/ముథోల్/ఖానాపూర్,సెప్టెంబరు8(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో గల మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో సోమవారం ఆయా పార్టీల నాయకులతో ఎంపీడీవో లక్ష్మీకాంతరావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వాహణపై చర్చించారు. గతంలో పోలింగ్ బూత్‌లు 76ఉండగా ప్రస్తుతం ఒక్క పోలింగ్ బూత్ పెరగడంతో ఆయా పార్టీల నాయకులు ఏనుగు ముత్యంరెడ్డి, అల్తం నాగోరావు, దేవి శంకర్, కాల్వ నరేష్, కాంత్‌రెడ్డి, నారాయణలతో పాటు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్వీకరించిన అభ్యంతరాలు పరిష్కరించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఎం తదితర పార్టీల మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

కుభీర్, సెప్టెంబరు (ఆంధ్రజ్యోతి): విధి నిర్వాహణలో సేవలందించే అధికారులు ప్రజల్లో ఉత్తమ గుర్తింపు లభిస్తుందని భైంసా ఆత్మచైర్మన్ సిద్ధంవార్ వివేకానంద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో సాగర్‌రెడ్డి, ఎస్సై కృష్ణారెడ్డి గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకున్న అధికారులను కాంగ్రెస్ పార్టీ నారాయణరావు పటేల్ వర్గం నాయకులు శాలువ పూలమాలతో సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బషీర్ పటేల్, బంక బాబు, రాందాస్, శివాజీ, సందీప్ దుగ్గే, వెన్నెల సతీష్, సాయి రెడ్డి, పురంశెట్టి రాజు, జే. దత్తురామ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కుభీర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సావ్లీ గ్రామం వద్ద కాస్కర్ గంగాధర్ అనే ఆటో డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. భైంసా మండలం లింగి గ్రామానికి చెందిన మృతుడు గంగాధర్ సోమవారం ఆటోలో భైంసా నుంచి సావ్లీ గ్రామానికి వస్తున్న క్రమంలో అతి వేగం కారణంగా సావ్లీ వద్ద ఆటో రోడ్డు కింద పడిపోయింది. దీంతో డ్రైవర్ గంగాధర్ అక్కడికక్కడే మరణించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీమా చెక్కుల అందచేత

భైంసా, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక సహకార సంఘాల్లో రుణాలు తీసుకునే సభ్యులకు చేయబడుతున్న బీమా వివిధ ఘటనల ద్వారా మృతి చెందిన సభ్యుల కుటుంబాలకు ఎంతగానో బాసటగా నిలుస్తోంది.భైంసా డివిజన్ పరిధిలోని మిర్జాపూర్ సొసైటీ ద్వారా స్వల్ప కాలిక రుణాలు తీసుకున్న నలుగురు సభ్యులు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. అయితే సంబంధిత సభ్యులు రుణాలు తీసుకునే సమయంలో సొసైటీ నిర్వాహకాధికారులు వీరితో ఎల్ఐసీ ద్వారా భీమా చేయించారు. దీంతో మృతి చెందిన నలుగురు సభ్యులకు కుటుంబాలకు ఎల్ఐసీ బీమా ద్వారా రూ.2 లక్షల చొప్పున మంజూరయ్యాయి. సోమవారం సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చైర్మెన్ అమేడ దేవేందర్ రెడ్డి, సీఈవో రాజేందర్, సొసైటీ డైరెక్టర్లు మృతుల కుటుంబాలకు ఎల్ఐసీ మంజూరు చేసిన చెక్కులను అందచేశారు.

మట్టి కరిగింది.. పీవోపీ మిగిలింది

కుభీర్, సెప్టెంబరు (ఆంధ్రజ్యోతి):మండల వ్యాప్తంగావినాయక నవరాత్రి వేడుకలను తొమ్మిది, పదకొండు రోజుల పాటు ఘనంగా చేపట్టారు. నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఇప్పుడు నీటిలో గంటల వ్యవధితో కరిగిన మట్టి విగ్రహాలు, కరగకుండా ఉన్న పీవోపీ విగ్రహాలు గట్టి సందేశాన్ని చాటుతున్నాయి.పర్యవరణానికి మేలు తలపెట్టే మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు చేద్దామని పర్యావరణ నిపుణులు పిలుపునిచ్చారు.

ఆదివాసి గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు వినతి

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పెంబి మండలంలోని చాకిరేవు ఆదివాసి గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షులు కుడిమేత విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి. గంగారాం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు కే. సంతోష్, గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్, శంభు, వసంత్ రావు, బాపు, భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి)లో రైతు బీమా కుంభకోణం

- ఏఈవో ఫిర్యాదు,
- ఫోర్జరీ సంతకాలపై విచారణకు డిమాండ్

నర్సాపూర్(జి), సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చాక్‌పల్లి వ్యవసాయ క్లస్టర్ అధికారి (ఏఈవో) కాల్వ రమ్య తన పేరు మీద ఫోర్జరీ సంతకాలు చేసి రైతు బీమా పథకం నిధులను అక్రమంగా కాజేశారని ఆరోపిస్తూ సోమవారం నర్సాపూర్(జి) పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి,దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఏఈవో రమ్య తన ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం... ఆమె 2020 జూలై 14 నుండి ఆగస్టు 27 వరకు ప్రసూతి సెలవులో ఉన్నారు. ఆ సమయంలో ఆమె తన విధులకు సంబంధించిన ట్యాబ్, స్టాంప్, సిమ్ కార్డులను మండల వ్యవసాయ అధికారికి అప్పగించారు. అయితే సెలవులో ఉన్న ఈ కాలంలో ఆమె ప్రమేయం లేకుండానే ఆమె లాగిన్ వివరాలను ఉపయోగించి, ఆమె సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమంగా రైతు బీమా క్లెయిమ్‌లు చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. గతంలో వ్యవసాయ విస్తరణ అధికారి లాగిన్ కావాలంటే కేవలం యూజర్ ఐడీ, పాస్వర్డ్ మాత్రమే అవసరమని, దీనిని అక్రమార్కులు దుర్వినియోగం చేశారని రమ్య తెలిపారు. 2020 జూన్ 10న నర్సాపూర్(జి) మండలంలోని చాక్‌పల్లి క్లస్టర్‌కు ఏఈవోగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తన లాగిన్ వివరాలు అపహరణకు గురయ్యాయని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను కోరారు. ఇది కేవలం తనపేరు మీద జరిగిన మోసం మాత్ర మే కాదని, రైతులకు అందాల్సిన ప్రభుత్వ సహా యాన్ని దొంగిలించడం ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం కలిగించారని ఆమె పేర్కొన్నారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు న మోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఏఈవో లాగిన్ వివరాలను ఎవరు దుర్వినియోగం చేశా రు.ఎవరెవరు ఈ కుంభకోణంలో భాగస్వాముల య్యారనే విషయాలపై వారు లోతుగా విచారణ జరుపుతున్నారు.ఈవ్యవహారంపై ఇదివరకే జిల్లా కలెక్టర్‌కు కూడాఫిర్యాదులు అందడంతో ఈ కేసు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ పథకాలను అడ్డు పెట్టుకొని జరిగే ఇలాంటి అక్రమాలకు ముగింపు పలకాలని ప్రజలు కూడా కోరుతున్నారు.

ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు : ఎంఈవో



సోన్‌లో ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేస్తున్న దృశ్యం



లక్ష్మణచాంద ఉత్తమ పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు

సోన్/లక్ష్మణచాంద/మామడ సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని, జాతి భవితవ్యం అంకిత భావం ఉన్న ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రధానోపాధ్యాయులు కాల్వగడ్డ ఆరాధన, మారెడ్డి శ్రీనివాస్, వెంకన్న, స్కూల్ అసిస్టెంట్లు అనుముల కమలాకర్ రావు, ఆరేళ్ల చంద్రశేఖర్ రావు, సంజయ్, రాపర్తి అశోక్ కుమార్, తాటికొండ రాజేశ్వర్, హేమలత, స్వరూపలకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయుల ప్రాముఖ్యతను, సమాజ ఉన్నతికి వారి సేవల గురించి ముఖ్య అతిథి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు వకుళాభరణం కృష్ణమూర్తి వివరించాడు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్, వకుళాభరణం కృష్ణమూర్తి, ఆరాధన, మారెడ్డి శ్రీనివాస్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రమేష్ బాబు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మామడలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీడీవో

తక్కువ జీతాలపై ఏఎన్ఎంల ఆందోళన

నర్సాపూర్(జి), సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 30 పడకల ఆసుపత్రి వద్ద సోమవారం ఉదయం ఆగ్జిలరీ నర్స్ మిడ్‌వైఫ్స్ (ఏఎన్ఎం)లు నిరసన చేపట్టారు. నాన్- కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) ప్రోగ్రామ్‌కు సంబంధించి ఆన్‌లైన్ డేటా ఎంట్రీ వల్ల పడుతున్న పని భారంతో పాటు, తమకు తక్కువ జీతాలు, ఉద్యోగ భద్రత లేకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసనలో ఏఎన్ఎంలు రాజమణి, పద్మావతి, గోదావరి, రేష్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పనిభారం, జీతాలపై ఆందోళన...

ఆన్‌లైన్ పనిభారం... తెలంగాణ యునైటెడ్ మెడికల్,హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున పీహెచ్‌సీకి సమర్పించిన లేఖలో గతంలో ఆఫ్‌లైన్‌లో చేసిన డేటా ఎంట్రీని ఇప్పుడు ఆన్‌లైన్‌లో తప్పనిసరి చేయడంతో పని భారం విపరీతంగా పెరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కారణంగా తీవ్రమైన మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నామని, రోజుకు 10 నుంచి 12 గంటలు పని చేయాల్సి వస్తోందని తెలిపారు.



నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు

20 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతి...

గత 20 సంత్సరాల నుండి తాము కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నప్పటికీ తమకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల క్రితం కేవలం రూ. 4,000ల జీతంతో ఉద్యోగంలో చేరిన తమకు ఇప్పుడు కేవలం రూ. 27,000లు మాత్రమే వస్తోందని, ఈ అరకొర జీతంతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గత డిసెంబరులో నిర్వహించిన పరీక్షల ఫలితాలను కూడా ఇంతవరకు ప్రకటించడం లేదని వారు తెలిపారు. ఈ సమస్యలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ ఎంట్రీ భారాన్ని తగ్గించడంతో పాటు తమకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, డిసెంబర్ పరీక్ష ఫలితాలను వెంటనే ప్రకటించాలని వారు కోరారు లేకపోతే తమ ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మండల ప్రజా ఫిర్యాదుల విభాగానికి అధికారుల డుమ్మా

ముథోల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని త్వరిత గతిన పరిష్కరించాలని సదుద్దేశంతో సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు ప్రతి సోమవారం మండల కేంద్రంలో ఫిర్యాదు విభాగాన్ని నిర్వహించాలని ఆదే శాలున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండాలని వారానికి ఒకసారి ఈ విభాగాన్ని ఏర్పాటు చేస్తారు. అయితే నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగానికి కేవలం తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శివకుమార్‌లు మాత్రమే హాజర య్యారు. మండలంలోని మిగతా శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ప్రజలు మండిపడుతున్నారు. కనీసం వారానికి ఒకసారి అయినా అధికారులు అందుబాటులో ఉండలేక పోతున్నారని, తమ సమస్య లను ఎవరికి విన్నవించాలని ఆరోపిస్తున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగానికి కేవలం మూడు నాలుగు శాఖల అధికారులే వస్తారు తప్ప మిగతా శాఖల అధికారులు డుమ్మా కొడుతున్నారని పేర్కొంటున్నారు. మండల కేంద్రంలో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అధికారులు నిర్లక్ష్యం చూపిస్తున్నా రన్న ఆరోపణలు వినబడుతున్నాయి. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల విభాగ సమావేశానికి అధికారులు హాజరు కాకపో వడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. ప్రజలు తమ గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలులో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సర్వే రికార్డులు, పింఛన్లు, రోడ్ల మరమ్మతులు, సంక్షేమ పథకాల లబ్ధి వంటి అంశాలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందే వేదికగానే ఈ విభాగం ఎంతో ఉపయోగపడుతుంది. అయితే సంబంధిత శాఖల అధికారులు సమయానికి హాజరు కావడం లేదు. వారిని ఒక్కరోజు జరిగే ఈ ఫిర్యా దుల విభాగానికి రెవెన్యూ, మండల పరిషత్, విద్య, వైద్య, వ్యవసాయ, పంచాయతీశాఖ, పశువర్ధన, ఐసీడీ ఎస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూ ఎస్, ఆర్ అండ్ బి తదితర మండల శాఖల అధికారులు ఈ ఫిర్యాదు విభాగంలో అందుబాటులో ఉండాల్సి ఉంటుంది. ప్రతి వారం పెద్ద సంఖ్యలో అధికారులు డుమ్మా కొట్టిన సంబంధి త ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవ డం లేదని సర్వత్రా విమర్శలు వినిపి స్తున్నాయి.



ప్రజా ఫిర్యాదు విభాగంలో హాజరైన తహసీల్దార్, ఎంపీడీవోలు

ఒకరికి ఐదేళ్ల జైలు

నిర్మల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : 2022 సంవత్సరంలో నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం రాచాపూర్ గ్రామానికి చెందిన జడ రజినీకాంత్ అనే వ్యక్తి భూమి విషయంలో అన్నతో గొడవ పడి, ఇష్టం వచ్చినట్లు అన్నపై దుర్భాషలాడి, కత్తితో దాడి చేసి తీవ్ర రక్త గాయాలు చేశాడని బాధితుడి భార్య లక్ష్మణచాంద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత సోమవారం నిర్మల్ జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీవాణి నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు.

నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుంచి తప్పించుకోలేరు: ఎస్పీ

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. నిర్మల్ పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తున్నారన్నారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టడానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారన్నారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. వినోద్ రావు, విచారణ అధికారులు జి. రాహుల్ (ఎస్సై), కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఏఎస్సై డల్లు సింగ్‌ప్రభాకర్(హెచ్‌సీ), వినోద్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

రెచ్చిపోతున్న వీధి కుక్కలు

● పదిహేను రోజుల వ్యవధిలో రెండు ఘటనలు

దస్తురాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో వీధి కుక్కల సమస్య ముదురుతోంది. పదిహేను రోజుల వ్యవధిలో వరుసగా రెండు ఘటనలు చోటుచేసుకోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం... రెచ్చిపోయిన వీధి కుక్కల గుంపులు గ్రామ వీధుల్లో స్వైర్య విహారం చేస్తూ చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయి. తాజా ఘటనలో ఓ మహిళా ఇంటి ముందు పనులు చేస్తుండగా కుక్క ఆమెపై దాడి చేసి గాయపరిచింది. పదిహేను రోజుల క్రితం జరిగిన మరొక ఘటనలో వృద్ధురాలు ఇంటి ముందు ఆడుకుంటున్న ఐదేళ్ల బాలికపై దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేసింది. ఈ తరహా సంఘటనలు వరుసగా జరగడం గ్రామ ప్రజల్లో ఆందోళనకు గురిచేస్తోంది. తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు. రెచ్చిపోతున్న కుక్కల సమస్యపై అధికారుల నిర్లక్ష్యం కొనసాగిస్తే మరింత ప్రమాదం తప్పదని ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.

సహకార సంఘం ఆధ్వర్యంలో ఆడిట్

కుంటాల,సెప్టెంబరు, 8(ఆంధ్రజ్యోతి):మండలకేంద్రం కుంటాల స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆడిట్ సిబ్బంది ఆడిట్ నిర్వహిం చారు. 2024-25 సంవత్సరానికిగాను సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పలు రకాల లావాదేవీలపై ఈ ప్రత్యేక ఆడిట్ నిర్వహించినట్లు సీనియర్ ఆడి టర్ భూమన్న, జూనియర్ ఆడిటర్ తోఫిక్ తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో నాగభూషణ్‌కు వివరాలు అడిగితెలుసుకొని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

గో విజ్ఞాన పరీక్షలకు పుస్తకాల అందజేత

కుంటాల, సెప్టెంబరు, 8 : (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాల స్థానిక ఆదర్శ మోడల్ పాఠశాలలో గో విజ్ఞాన పరీక్షల కోసం 550 మంది విద్యార్థులకు పుస్తకాలను ప్రిన్సిపల్ రాజు అందజేశారు. నిర్మల్ జిల్లా గో సేవా ప్రముఖ్ కొత్త కాపు నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆవు, వ్యవసాయం, పర్యావరణం, సేంద్రియ ఎరువులు మొదలైన దేశీయ, శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంపొందించడానికి ఈ పరీక్షలు ఎంతో దోహదపడతా యన్నారు. పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన వారికి మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి రూ.50 వేల , 3వ బహుమతి రూ.25 వేలతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.


ఆస్తి, ప్రాణ నష్టపరిహారం కోసం కలెక్టర్‌కు వినతి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల వల్ల జరిగిన ఆస్తి, ప్రాణ నష్ట పరిహారం కొరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 25 వేలు ఇవ్వాలని, వర్షాల వల్ల కొట్టుకుపోయిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, కడెం ప్రాజెక్టులో వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన గంగాధర్ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మేడిసెమ్మె రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ ఏ. మహేందర్, జిల్లా అధ్యక్షులు కమల్ నయన్, విలాస్, రాచకొండ సాగర్, ఆకుల కార్తీక్, సుష్మారెడ్డి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

నాటి ప్రతీ మొక్కను సంరక్షించాలి

ఖానాపూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నాటిన ప్రతి మొక్కను బాధ్యతగా సంరక్షించాలని విద్యార్థులకు ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సంతోష్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీసీఐపై కదలిక

- పునరుద్ధరణ వైపు అడుగులు వేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం
- రేణుక సిమెంటు పరిశ్రమ ఏర్పాటుకు ఆటంకాలు
- ఫలిస్తున్న ఎమ్మెల్యే పాయల శంకర్ ప్రయత్నాలు

ఆదిలాబాద్ జిల్లాలో.. మూతపడిన సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణకు ఎట్టకేలకు కదలిక వస్తుంది. అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటున్నారు.

ఆదిలాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో ఏళ్ల క్రితం మూతపడిన ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పరిశ్రమ పునరుద్ధరణపై ఎట్టకేలకు కదలిక కనిపిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమ పునరుద్ధరణకు ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సీసీఐ పరిశ్రమను పునరుద్ధరిస్తామని 2018 ఎన్నికల సమయంలో కేంద్ర మంత్రి అమిత్ షా జిల్లా పర్యటనలో ప్రకటించారు. దీంతో వరుసగా రెండుసార్లు బీజేపీ పార్టీకి చెందిన అభ్యర్థులను పార్లమెంట్ సభ్యులుగా గెలిపించారు. అలాగే 2023 ఎన్నికల్లో అదిలాబాద్ శాసనసభ నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థి పాయల శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెండేళ్లుగా ఎంపీ, ఎమ్మెల్యేలు సీసీఐ పరిశ్రమ పురుద్ధరణకు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో సీసీఐ సీఎండీ సంజయ్ బంగా, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి కే.రామకృష్ణారావు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఇప్పటికే కేంద్ర పరిశ్రమలు గనుల శాఖామంత్రి కుమారస్వామిని కలిసినట్లు తెలిపారు. మరోసారి కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సీసీఐ సీఎండీ సంజయ్ బంగాను కోరారు.

కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తేనే..

మూతపడిన సీసీఐ పరిశ్రమ పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకదృష్టిని సారిస్తే పునరుద్ధరణ సాధ్యమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతన్నాయి. గతంలోనే పలువురు కేంద్ర మంత్రులు సీసీఐ పునరుద్ధరణ సాధ్యం కాదని ప్రకటనలు చేశారు. ఈ నేపథ్యంలో మళ్లీ పరిశ్రమ పునరుద్ధరణ అంశం తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా సీసీఐ సీఎండీతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపడం ఆశలు రేపుతుంది. ఇప్పటికే సీసీఐ పరిశ్రమ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి పలుమార్లు ప్రకటించారు. అలాగే ఎంపీ, ఎమ్మెల్యేలు కేంద్రప్రభుత్వ పెద్దలను కలుస్తూ సీసీఐ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు.



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సీసీఐ పరిశ్రమ



సమావేశమైన మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎమ్మెల్యే పాయల శంకర్

రేణుకపై ఊగిసలాట..

సీసీఐ పరిశ్రమకు ప్రత్యామ్నాయంగా ఆదిలాబాద్‌రూరల్ మండలం యాపల్ గూడ వద్ద నిర్మించనున్న ప్రైవేట్‌రంగ సంస్థ రేణుక సిమెంట్ పరిశ్రమకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. ఇప్పటికే పరిశ్రమ కోసం వేలఎకరాల భూములను సేకరించిన పరిహారం విషయంలో మాత్రం యాజమాన్యానికి రైతుల మధ్య విభేదాలు తలెత్తుతున్నా యి. ఇటీవల పరిశ్రమ భూములను సర్వే చేసేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులను రైతులు అడ్డుకున్నారు. దీంతో పరిశ్రమ ఏర్పాటుపై మళ్లీ ఊగిసలాటనే కనిపిస్తుంది. గత ఐదేళ్లుగా ఇదే పరిస్థితి ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంత మంది రైతులు కోర్టును ఆశ్రయించారు.

ప్రతిపాదనలు కోరిన కేంద్రం..

సీసీఐ పురుద్ధరణతో జిల్లాలో ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపుగా 5 వేలమంది నిరుద్యోగులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉంటుంది. పునరుద్ధరణకు అవసరమైన ప్రతిపాదనలను పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీసీఐ కోరింది. ఆధునిక యంత్రాలతో పరిశ్రమ పునరుద్ధరణకు సుమారు రూ.2,వేల కోట్లు అవసరమని సీసీఐ యాజమాన్యం అంచనా వేస్తుంది. ఇంతటీ ప్రాధాన్యత కలిగిన పరిశ్రమ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. ప్రతిపాదనలను త్వరలో కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.



సీసీఐ పరిశ్రమ

2 వేల కోట్లు అంచనా..

28 ఏళ్ల క్రితం మూతపడిన సిమెంట్ పరి శ్రమ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. అలాగే యంత్ర సామగ్రి కూడా పూర్తిగా తుప్పుబట్టి పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో నూతన యంత్రాల కొనుగోలుకు సుమారుగా రూ.2 వేల కోట్ల నిధులు అవసరమని అంచనా వేస్తున్నారు. గతంలోనే స్క్రాప్‌ను విక్రయించేందుకు సీసీఐ టెండర్లను కూడా ఖరారు చేసింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో భారీయంత్రాలు , వాహనాలు ఉపయోగంలో లేకపోవడంతో స్క్రాప్ కింద అమ్మేసేందుకు సీసీఐ సిద్ధమైంది. పరిశ్రమ పునరుద్ధరణకు అవసరమైన ముడి ఖనిజ సంపద వేల ఎకరాల భూములు సీసీఐ ఆధీనంలోనే ఉన్నాయి. అయితే మరోవైపు నిధుల కొరతనే సీసీఐ పురుద్ధరణకు ప్రధాన ఆటంకంగా మారుతుందని తెలుస్తుంది.



ల్యాప్‌ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా

గిరిజన విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్ పంపిణీ

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

ఉట్నూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గిరిజన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశామని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూగుప్తా తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాంబర్‌లో ఉన్నత విద్య కోర్సుల లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ల్యాప్‌ట్యాప్‌లు అందించారు. ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల నుంచి వచ్చిన ఆర్జీలను పరిష్క రించడానికి గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి దరఖాస్తులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసిఫాబాద్ గ్రామానికి చెందిన నిఖిల్ తనకు పై చదువుల కోసం ల్యాప్ ట్యాప్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఉమ్మడి జిల్లా లోని గిరిజన ప్రాంతాల ప్రజలకు 100 శాతం అత్యవసర వైద్య సేవలు అందించేలా చూడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా 108 అంబులెన్స్ సేవల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాద్ జిల్లా 108 ఎమర్జెన్సీ ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్, జిల్లా మేనేజర్ రాజశేఖర్ కలిశారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న దినసరి ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 12న హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూగుప్తాకు దినసరి ఉద్యోగుల సంఘం నాయకులు సోమవారం సమ్మె నోటీసు ఇచ్చారు.



అవార్డులు స్వీకరిస్తున్న ప్రిన్సిపాళ్లు, ట్రైనర్‌లు

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ దినో త్సవాన్ని పురస్కరించుకుని డిపార్టుమెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎంపికైన పలువురు ఉపా ధ్యాయులు, ట్రైనర్‌లకు అవార్డులు అందించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమ ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మా గారాల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కార్మిక, ఉపాధి, కర్మా గార శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్‌లు హాజరయ్యారు.

ఉట్నూర్ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల కృషిని గుర్తిస్తూ ఉపాధ్యాయ దినోత్సవ అవార్డులను ప్రథమంగా ఉద్యోగ, శిక్షణ శాఖ చరిత్రలో ప్రదానం చేశామని ఉట్నూర్ ఐటీఐ ప్రిన్సిపల్ రోడ్డ శ్రీనివాస్ తెలిపారు.

ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ



ప్రజల సమస్యలను ఆలకిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వారి సమస్యలను ఆలకించి సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు చేశారు. 17 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీకి విన్నవించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని ఎస్పీ సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకు అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది వామన్ పాల్గొన్నారు.

'విచ్ఛిన్నం చేసే శక్తుల కుట్రలను తిప్పికొట్టాలి'



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సాబ్లే అమర్‌సింగ్

నేరడిగొండ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమాజాన్ని విచ్ఛిన్నం చేసే శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాబ్లే అమర్‌సింగ్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాబ్లే అమర్‌సింగ్ మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాల పాటు మథుర లబాన సమాజ ఎన్నికల అధికారిగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించిన అడ్వకేట్ మోహన్‌సింగ్‌ను తొలగించి ఇతరులను నియమించాలని కొందరు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యంపైన దాడి చేయడమే అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చౌహాన్, కైలాష్. ప్రధాన కార్యదర్శి అజడే కేవల్ సింగ్, కార్యదర్శి పద్వాల్ నానక్ సింగ్, సలహాదారులు కైలాష్‌సింగ్, సలహాదారులు నిస్తే దిగంబర్, చోపాడే సూరజ్సింగ్, గులాబ్ సింగ్, గోవాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాసం కల్పించాలి

బజార్‌హత్నూర్ , సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న చెరువు పక్కనే గల జవహర్‌నగర్ కాలనీవాసులు పునరావాసం కల్పించాలని సోమవారం కోరారు. ఆదిలాబాద్‌లో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో కలెక్టర్ రాజర్షిషాతో పాటు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌లకు వేర్వేరుగా కాలనీవాసులు పెదసంఖ్యలో తరలివెళ్లి ఆర్జీని అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నర్సయ్య, ప్రకాష్, రేణు సింగ్‌లు మాట్లాడుతూ 2002లో చెరువు పూర్తి కాగా పదేళ్ల వరకు ఎలాంటి అపాయం లేదని, ఆ తర్వాతి నుంచి వరద నీటితో సతమతమవుతున్నామన్నారు. తమకు సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు.



అర్జీ అందించిన బజార్‌హత్నూర్ మండలం జవహర్‌నగర్‌వాసులు

టవర్లు ఏర్పాటు చేయండి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్



జనరల్‌మేనేజర్ వెంకటేశ్వర్లుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇటీవల హైదరాబాద్‌లో బీఎస్ఎన్ఎల్ సీజీఎం రత్నకుమార్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిశారు. బోథ్ నియోజకవర్గంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో టవర్ల ఏర్పాట్లు, ఇతర సమస్యలపై వినతిపత్రం అందజేయగా సోమవారం బీఎస్ఎన్ఎల్ నిజామాబాద్, ఆదిలాబాద్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు వారి బృందంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసి నియోజకవర్గంలో గల నెట్వర్కుల సమస్యలపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో చర్చించారు. మండలంలోని బొందిడి గ్రామానికి చెందిన ఆడే కైలాష్ కుమారుడు ఆడే రవి కిరణ్ ఎంబీబీఎస్ చదువుతున్న సందర్భంగా వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఐటీడీఏ వారితో సంప్రదించి ల్యాప్‌టాప్ అందజేశారు.

ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్



దివ్యాంగుల ఆందోళన

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నాలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఆదిలాబాద్ సీపీఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌తో ధర్నా నిర్వహించారు. స్థానిక సుందరయ్య భవనం నుంచి ర్యాలీగా తరలి వచ్చి కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు ఎంస్వామి, పొచ్చన్న, గంగారాం, రామన్న తదితరులు పాల్గొన్నారు. ఇటీవల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో సమస్యలను తెలుసుకునేందుకు సర్వే నిర్వహించినట్లు ఏరియా కమిటీ కార్యదర్శి లంకరాఘవులు తెలిపారు. 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనాల మల్లేష్ ఆరోపించారు. 104 ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించాలనే డిమాండ్ తో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యల సాధన కోసం కలెక్టరేట్ ఎదుట ఏడు రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు హోరెత్తించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి నవీన్, 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రభాకర్



రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ప్రభాకర్‌ను అభినందిస్తున్న రాష్ట్ర నాయకులు

ఉట్నూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా న్యాయవాది పెందూర్ ప్రభాకర్ ఎన్నికయ్యారని రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు గోడం గణేష్ ప్రకటించారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని గిరిజన భవనంలో ఆదివాసీహక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్య క్షులు గోడం గణేష్, నాయకులు కుడ్మెత తిరుపతి ,కోడప నగేష్ అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించామన్నారు. ఆదివాసీల హక్కులకోసం అస్తిత్వపోరాటానికి ఆదివాసుల కేసులు వాదిస్తూ ఈరోజు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పెందూర్ ప్రభాకర్‌ను తుడుందెబ్బ నాయకులు తుడుందెబ్బ కండువా కప్పి అభినందించారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రోజురోజుకి నియోజక వర్గంలో పార్టీ బలోపేతమవుతుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంపు ప్రజాసేవాభవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఆలం రూప ఆధ్వర్యంలో 12వ వార్డ్ నుంచి పలువురు మహిళలు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పేదబడుగు బలహీనవర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, కొండ గంగాధర్, గుడిపెల్లి నగేష్ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు



వినతులు స్వీకరిస్తున్న శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు నమ్మకంతో ఇచ్చే ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికపుడు వాటిని పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ సలోని చబ్రా సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆర్జీలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. వినతులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, జడ్పీ సీఈఓ జితేందర్‌రెడ్డి, డీఆర్‌డీఓ రవీందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ మిల్కు, డీడబ్ల్యూ మిల్క, ఆయా శాఖల అధికారులున్నారు.

ఆయుధం తయారి చేసి ప్రదర్శించిన వారిపై కేసు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సినిమాల్లో మాదిరిగా ఆయుధం తయారు చేసి ప్రదర్శించిన వారిపై వన్‌టౌన్‌లో సోమవారం కేసు నమోదు చేసినట్లు ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ కే.నాగరాజు తెలిపారు. కోలిపురకు చెందిన ఆకుల నిథిన్ అలియాస్ టిక్కు, సాయికుమార్, పరివార్ మణికంఠ సినిమాల్లోల్లాగా ఆయుధం తయారు చేయించి ప్రజల ముందు ప్రదర్శించి భయాభ్రాంతులకు గురి చేశారన్నారు. వీరితో పాటు ఆయుధాన్ని తయారు చేసిన మరో వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఇందులో ఆకుల నిథిన్, కారంగుల సాయికుమార్లను అరెస్ట్ చేశామన్నారు. ఆయుధాలతో ప్రదర్శనలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వద్దని ఆదివాసుల డిమాండ్



ఉట్నూర్ సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఉట్నూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీలు, సుగాలీలు, బంజారాలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వద్దంటూ రాడు సేవాసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గేడం నిరంజన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, ఉట్నూర్ సబ్‌కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ సుగాలీలు లంబాడీలు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వలస వచ్చారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారు తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ సర్టిఫికెట్లు పొంది గిరిజనుల రిజర్వేషన్‌లను అనుభవిస్తున్నారని తెలిపారు. ఆదివాసులు అందుకోవాల్సిన ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు అన్ని తన్నుకు పోతున్నారని తెలిపారు. విద్య, వైద్యం అన్ని రంగాల్లో వలసవాదులను అరికట్టాలని, వలస వచ్చిన వారిని నియామకం చేసుకోకుండా జిల్లాకు చెందిన స్థానికులకు అవకాశాలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆత్రం ప్రకాష్, వెంకట్, ముకుందరావు, ప్రకాష్, పూర్క గజానంద్, మనవి మాణిక్ రావు, భీంరావు, బాలాజీ పాల్గొన్నారు.

రైల్వే సమస్యలపై వినతి



వినతిపత్రం అందిస్తున్న నేతలు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ స్టేట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అధ్యర్యంలో రైల్వే సమస్య గురించి నాందేడ్ డివిజనల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైల్వే క్రాసింగ్ గేట్ సమస్యలతో పాటు ఫిట్‌లెన్ గురించి వివరించారు. ఏళ్లుగా ఎదుర్కుంటున్న సమస్యలను ప్రస్తావించారు. వీటిపట్ల ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు జగదీష్ అగర్వాల్ తెలిపారు. కార్యక్రమంలో రాఘవేంద్రనాథ్ యాదవ్, జనగం సంతోష్, సుభాష్ జాదవ్ పాల్గొన్నారు.

అభ్యంతరాలను కలెక్టర్‌కు నివేదిస్తాం

ఉట్నూర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రదర్శించిన ఓటరు జాబితాలో రాజకీయ పార్టీల నాయకులు తెలిపిన అభ్యంతరాలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని ఎంపీడీవో రాంప్రసాద్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రాదేశిక నియోజకవర్గం, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ కోసం ఓవర్ జాబితాను, పోలింగ్ కేంద్రాల జాబితాల పై అభ్యంతరాల స్వీకరణ కోసం నిర్వహించిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంగన్నపేట ఎంపీటీసీల పరిధిలో ఒక్క ఓటరు రెండేసి వార్డుల్లో ఓటరు నమోదు అయి ఉన్నారని వాటిని తొలగించాలని నాయకులు ఎంపీడీవోకు సూచించారు. చనిపోయిన వారి పేర్లు తొలగించాలని కోరడంతో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యకు పరిష్కారం లభించే విధంగా ప్రయత్నిస్తామన్నారు.